ఒక జాతిగా భారతదేశం

1. మార్కు ప్రశ్నలు

1. మనదేశంలోని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య?

జ।। మనదేశంలోని రాష్ట్రాలు 28, కేంద్రపాలిత ప్రాంతాలు 7.

2. భారతరాజ్యాంగం ఏ సం।।లో రూపొందింది?

జ।। 1949 సం।।లో

3. సమ న్యాయపాలన (Rular of low) అంటే ఏమిటి?

జ।। చట్టాలు, శాసనాలు ప్రాతిపదికపై ప్రభుత్వాన్ని నిర్వహించడాన్ని సమన్యాయపాలన అంటారు.

4. సామాజిక న్యాయం అంటే ఏమిటి?

జ।। సమాజ సంపద అందరికి పంపిణీ అయి, సమాజంలో కుల, మత భేదాలు సమసిపోవుటయే సామాజిక న్యాయం.

5. సామాజిక న్యాయం పెంపొందించడానికి తోడ్పడే అంశాలు ఏవి?

జ।। రిజర్వేషన్లు, భూ సంస్కరణలు అమలుచేయడం, సంపద కేంద్రీకృతం కాకుండా చూడటం.

6. సమాఖ్యవాదం అంటే ఏమిటి?

జ।। కేంద్ర రాష్ట్రాల మధ్య రాజ్యాంగరీత్యా అధికారాలు పంపిణీ అయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పయనించుటయే సమాఖ్యవాదం.

7. లౌకికవాదం అంటే ఏమిటి?

జ।। మతప్రమేయం లేకుండా పరిపాలన మతస్వాతంత్ర్యం కలుగజేయడాన్ని లౌకికవాదం అంటారు.

8. అల్ప సంఖ్యాక వర్గం అని ఎవరిని అంటారు?

జ।। భారత దేశం హిందూ దేశం. ఇక్కడ హిందువుల సంఖ్య అధికం. హిందువులు కాని ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్దులు, జైనులు మొ।।గు వారిని అల్పసంఖ్యాక వర్గం అని అంటారు.

2. మార్కుల ప్రశ్నలు

1. సమన్యాయ పాలన అంటే ఏమిటి? అక్కడి లక్షణాలు ఏవి?

జ।। సమన్యాయ పాలన అంటే చట్టాలు, శాసనాల ప్రాతిపాదికపై ప్రభుత్వాన్ని నిర్వహించడం.

లక్షణాలు:

- సాధారణ న్యాయస్థానాలు అమలుపరచే చట్టాలు పౌరులందరికి తారతమ్యం లేకుండా వర్తింపజేయడం.
- పాలకుల కంటే చట్టానికే ప్రాధాన్యత ఇవ్వడం.

- చట్టాలను అతిక్రమించిన సందర్భాల్లో తప్ప పౌరులను మరే ఇతర సందర్భాల్లోను భాదించకూడదు.
- ఏ వ్యక్తికి ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక హక్కులు ఉండకపోవడం.

2. సమాఖ్య వాదం అంటే ఏమిటి? దీని ముఖ్య లక్షణం ఏమిటి?

జ।। - సమాఖ్య వాదం అంటే ప్రభుత్వ అధికారాలను రాజ్యాంగ రీత్యా విభజించి కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపిణీ చేయడం అని అర్థం.
- రాష్ట్రాల మధ్య, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడే వివిధ పాలనా సంబంధమైన సమస్యలని జాతీయాభివృద్ధి యండలి, ముఖ్యమంత్రుల సదస్సు వంటి వేదికల్లో పరిష్కరించుకోవాలన్నది సమాఖ్య భావనలోని ముఖ్యలక్షణం

3. జాతీయ సమైక్యత అంటే ఏమిటి?

జ।। - స్వేచ్ఛా, సమానత్వ ప్రాతిపదికగా సహవాస స్ఫూర్తితో వివిధ వర్గాల జనావళిని ఏకతాటిపై తెచ్చి, వారిలో 'ఈ దేశం నాది' అనే భావనను పెంపొందించడమే జాతీయ సమైక్యత.
- క్లుప్తంగా చెప్పాలంటే మనమంతా కుల, మత, భేదం లేకుండా కలసి మెలసి సహ జీవనం సాగించడమే జాతీయ సమైక్యత.

4 మార్కుల ప్రశ్నలు

1. 'సామాజిక న్యాయం' అంటే ఏమిటి? సామాజిక న్యాయ సాధనకు మన దేశం చేపట్టిన చర్యలేవి?

జ।। దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడటం సమాజంలో భౌతిక వనరులన్నింటిపై యాజమాన్య అదుపు, సమిష్టి సంక్షేమానికి తొడ్పడేటట్లు చేయడం సాంఘిక న్యాయం. సమాజ సంపద అందరికి పంపిణీ చేయడమే సాంఘిక న్యాయం.

సామాజిక న్యాయసాధనకు మనదేశం చేపట్టిన చర్యలు:

- రాజ్యాంగం కొన్ని హామీలు ఇచ్చింది. ప్రాథమిక హక్కుల్ని చేర్చింది.
- బడుగు వర్గాల వారికి మౌలిక అవసరాలైన తిండి, బట్ట, గృహ వసతి, నీరు, విద్య అందించింది.
- పేదరిక నిర్మూలనకు కృషిచేసి, బడుగు వర్గాల వారికి సమాజంలో సముచిత స్థానాన్ని కల్పించింది.
- అస్పృశ్యత నిషేధం జరిగింది. గ్రామీణ ఉపాధి కల్పన అమలైంది.
- జమీందారీ వ్యవస్థ రద్దయింది. భూ సంస్కరణలు అమలై మిగులు భూముల్ని రైతులకు పంచి ఇవ్వటం జరిగింది.
- సామాజిక న్యాయసూత్రాల ఆధారంగా ఉద్యోగాల్లోను, విద్యాలయాల్లోను శాసనసభల్లోను వెనుకబడ్డ కులాలవారికి, అణచివేతకు గురైన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పింపబడ్డాయి.
- చట్టం దృష్టిలో పౌరులందరూ సమానం.

– కనీస వేతన చట్టం అమలులోకి వచ్చింది.

2. లౌకికవాదం అంటే ఏమిటి? భారతదేశం ఈ వాదనకు ఎలా కట్టుబడి ఉంది?

జ।। ధర్మ నిరపేక్షతా భావనయే లౌకికవాదం. వివిధ మతాల మధ్య భావసమైక్యత ఉంది. రాజ్యాల పాలనలో మత ప్రమేయం లేనిది, రాజ్యమతం అంటూ ప్రత్యేకంగా ఏది లేనిది, లౌకికవాదం.

భారతదేశం లౌకికవాదానికి ఎలా కట్టుబడి ఉందంటే:

– మనదేశంలో ప్రభుత్వం అన్ని మతాలవారిని సమానంగా ఆదరిస్తుంది.
– ప్రతి పౌరుడు తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు, స్వీకరించకపోవచ్చు. అంటే రాజ్యాంగం ద్వారా ప్రతీ పౌరుడు మత స్వేచ్ఛ పొందినట్లే.
– మతంపేరుమీద హోదాలు, ఉన్నత పదవులు ఇవ్వడం జరగదు.
– ప్రభుత్వ గ్రాంట్లు పొందే విద్యాలయాల్లో మతబోధ నిషేధం.
– ఎన్నికల్లో మత చిహ్నాలని వాడరాదు.
– మతపర కల్లోలాలను లేవదీసే వారిని ప్రభుత్వం శిక్షిస్తుంది.
– ప్రభుత్వం మత ప్రమేయం లేకుండానే పాలనా వ్యవహారాలను నిర్వహిస్తుంది.

3. భారతదేశంలో జాతీయ సమైక్యతను పెంపొందించడానికి తోడ్పడే అంశాలని వివరించండి?

జ।। దేశంలోని ప్రజలు తామంతా ఒక్కటే అనే భావాన్ని కలిగి ఉండటమే జాతీయ సమైక్యత. ఏకతాభావం కలిగి ఉంటేనే ఏదైనా జాతి (లేదా) దేశం మనుగడ సాధించగలుగుతుంది.

జాతీయ సమైక్యతకు తోడ్పడే అంశాలు:

– చారిత్రక ఉత్తర దాయిత్వం:
– ప్రాచీన కాలం నుంచి భారతీయులు ఉన్నత సంస్కృతి నాగరికతల్ని కలిగి ఉన్నారు.
– ప్రాచీన కాలంలో భారతదేశాన్ని భరతవర్షమని పిలిచేవారు. తర్వాత కాలంలో హిందూస్థాన్, ఇండియా అనే పేర్లు వాడుకలోకి వచ్చాయి. ఈ చారిత్రక నేపథ్యం జాతీయ సమైక్యతను పెంపొందించటంలో ప్రధానమైన అంశంగా భావించవచ్చు.
– **సమాఖ్యవాదం**: భారత రాజ్యాంగంలో సమాఖ్య వాదం లక్షణాలు ఉన్నాయి. ఇవి కేంద్ర రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఉపయోగపడతాయి.
– **రాజకీయ పార్టీలు**: ఇవి వివిధ ప్రాంతాల, మతాల, కులాల, వర్గాల ప్రజలను తమ సభ్యులను చేర్చుకొని ఉమ్మడి కార్యక్రమాల ద్వారా సమకరింప చేస్తాయి జాతీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయి.
– **సామాజిక అవరోధాల తొలగింపు**: మత, కుల, ప్రాంతీయ అసమానతలు తొలగించేందుకు తగిన రీతిలో ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి.
– **సంస్థాగత ఏర్పాట్లు**: ఒకే రాజ్యాంగం, ఏక పౌరసత్వం, ఒకే పాలనా వ్యవస్థ, ఒకే నేర చట్టాలు ఒకే రకమైన సమగ్ర న్యాయ వ్యవస్థ, IAS, IPS, మొదలైన సంస్థాగత సర్వీసులు

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. **జనాభాలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం**

   ఎ) భారత్ బి) చైనా సి) అమెరికా డి) పాకిస్తాన్

2. **భారత రాజ్యాంగం గుర్తించిన భాషల సంఖ్య**

   ఎ) 22 బి) 18 సి) 19 డి) 20

3. **భారతదేశ అధికారభాష**

   ఎ) తెలుగు బి) సంస్కృతం సి) హిందీ డి) పంజాబీ

4. **భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు**

   ఎ) అంబేద్కర్ బి) రాజేంద్ర ప్రసాద్ సి) నెహ్రూ డి) గాంధీజీ

5. **భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సం॥**

   ఎ) 1949 బి) 1956 సి) 1948 డి) 1950

6. **లౌకిక రాజ్యం అంటే**

   ఎ) మత ప్రమేయం లేకుండా ఉండడం బి) బలమైన సైనిక రాజ్యం

   సి) మత రాజ్యం డి) ఇస్లాం రాజ్యం

7. **కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార విభజన దేనిలో ప్రధాన లక్షణం**

   ఎ) లౌకిక రాజ్యం బి) ఏక కేంద్ర రాజ్యం

   సి) అధ్యక్ష ప్రభుత్వం డి) సమాఖ్య ప్రభుత్వం

8. **జనాభా దృష్ట్యా ప్రపంచంలో భారత దేశ స్థానం**

   ఎ) మొదటిది బి) రెండవది సి) మూడవది డి) నాల్గవది

9. **భారతదేశంలో సర్వసత్తాక సార్వభౌమాధికారం కల్గి ఉన్న వ్యవస్థ**

   ఎ) పార్లమెంటు బి) ప్రధాని సి) ప్రజలు డి) రాష్ట్రపతి

10. **ప్రస్తుతం భారత దేశ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య వరుసగా**

    ఎ) 28.7 బి) 25.6 సి) 16.6 డి) 7.28

జవాబులు

1. బి 2. ఎ 3. సి 4. ఎ 5. డి 6. ఎ 7. డి 8. బి 9. సి 10. ఎ

ఖాళీలని పూరించండి

1. ప్రపంచంలోని పెద్ద భాషల్లో తెలుగు భాష స్థానం .....
2. ..... లేకుండా స్వేచ్ఛకు అర్థం లేదు.
3. మన రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కులను రక్షించే హక్కు .....
4. చట్టం ముందు ప్రతి వ్యకినీ సమానంగా చూసినప్పుడు ఆ పరిపాలనను ..... అంటారు.
5. భారత జాతీయ సమైక్యతను ప్రతి బింబించే నినాదం .....
6. ప్రాచీన భారతదేశంలో ప్రజలంతా సమానమనే భావనను ప్రబోధించిన మతం .....
7. I. A. S పూర్తి రూపం .....
8. I. P. S పూర్తి రూపం.....
9. మత వ్యవహారాల నుంచి రాజ్యాన్ని వేరు చేయడమే .....
10. భారత రాజ్యాంగం రూపొందించిన (లేదా) ఆమోదించిన సం॥ .....
11. భారతీయులు తమ ఓటు హక్కును పొందే వయస్సు.....
12. సామాజిక న్యాయం పెంపొందించడానికి ..... తోడ్పడతాయి.
13. మనదేశంలోని ప్రజల వాడుక భాషల సంఖ్య .....
14. ఎన్నికైన అధిపతి ఉండే రాజ్యాన్ని ..... అంటారు.
15. భారతదేశంలో సర్వసత్తాక సార్వభౌమాదికారం ..... వద్ద ఉంటుంది.

జవాబులు

1. 16 2. సమానత్వం 3. రాజ్యాంగ పరిహరపు హక్కు 4. సమన్యాయపాలన
5. భిన్నత్వంలో ఏకత్వం 6. భౌద్దమతం 7. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్
8. ఇండియన్ పోలీస్ సర్వీస్ 9. లౌకికత్వం 10. 1949 11. 18 సం॥ 12. రిజర్వేషన్స్
13. 1652 14. గణతంత్ర రాజ్యం 15. ప్రజల

జతపరచండి

గ్రూప్ ఎ		గ్రూప్ బి
1. భారత రాజ్యంగం రూపొందించిన సం॥	( )	ఎ) అత్యున్నత న్యాయస్థానం
2. చట్టం ముందు పౌరులందరు సమానం	( )	బి) రిజర్వేషన్లు
3. భారత రాజ్యంగం అమలులోకి వచ్చిన సం॥	( )	సి) సమన్యాయపాలన
4. సామాజిక న్యాయం	( )	డి) 1950
5. సుప్రీంకోర్టు	( )	ఇ) 1949

జవాబులు

1. ఇ 2. సి 3. డి 4. బి 5. ఎ